Literacy for a Billion

Movie: Gharana Mogudu
Year: 1992

Song: Kitukulu Telisina
Lyricist: Bhuvana Chandra

కిటుకులు తెలిసిన
చిటపట చినుకులు
పిటపిటలాడిన
పరువపు తళుకులు
అహ అహ అహ అహ
అబ్బా..ఇది ఏం వా.....నా
అబ్బబ్బా...ఇది ఏం వాన
కిటుకులు తెలిసిన
చిటపట చినుకులు
చినుకులు కావ
మగసిరి పిలుపులు
అహ అహ అహ అహ
అబ్బా..ఇది ఏం వా.....నా
అబ్బబ్బా...ఇది ఏం వాన
రివ్వున కొట్టిన ఓ చినుకు
కసిగా పదమంటే
రైకను తట్టిన ఆ చినుకే
రైటుకొట్టమంటే
హత్తుకు పోయిన ఓ చినుకు
వగలే ఒలికిస్తే
చెక్కిలింటిన ఆ చినుకే
సెగలు రేపుతుంటే
కురిసే వయ్యారి వానా
మెరిసే నీ కన్నులజాణా
ఆ...కురిసే వయ్యారి వానా
మెరిసే నీ కన్నులజాణా
ముదిరే చలిగాలిలోన
అదిరే పని మొదలెడదామ
అహ అహ అహ అహ

అబ్బా..ఇది ఏం వా.....నా
అబ్బబ్బా...ఇది ఏం వాన
కిటుకులు తెలిసిన
చిటపట చినుకులు
చినుకులు కావ
మగసిరి పిలుపులు
అబ్బబ్బా...ఇది ఏం వాన
హద్దులు మీరిన ఆవేశం
తలుపే తడుతుంటే
అల్లరి ఆశల ఆరాటం
రెచ్చి రేగుతుంటే
తుంటరి చేతుల పిల్లోడా
తడిమే పని రద్దు
కమ్ముకు పోయిన వేళల్లో
గుట్టు దాచవద్దు
ఒడిలో బంగారు చేప
పడితే నీకంతటి ఊపా
ఆ...ఒడిలో బంగారు చేపా
పడితే నీ కంతటి ఊప
తడిలో అందాల పాప
పడితే పులుసవుతది చేప
అహ అహ అహ అహ
అబ్బా..ఇది ఏం వా.....నా
అబ్బబ్బా...ఇది ఏం వాన
కిటుకులు తెలిసిన
చిటపట చినుకులు
అహ అహ అహ అహ
అబ్బా..ఇది ఏం వా.....నా
అబ్బబ్బా...ఇది ఏం వాన

Disclaimer: PlanetRead does not own these lyrics and is not using them for any commercial purpose. For over 20 years, PlanetRead has been subtitling Bollywood songs for mass literacy. These lyrics are being offered as part of PlanetRead's literacy development initiative.

PlanetRead is a tax-exempt, not-for-profit: 501(c) (3) in the United States and 80(G) in India.